01ATP21F_01ATP21F.qxd 21-07-2024 PM 10:20 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 22 జూలై 2024 పేజీలు : 04



# హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌కు ఘన స్వాగతం



గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్,చిత్రంలో కలెక్టర్ టిఎస్ చేతన్

**పుట్టపర్తి రూరల్ జులై 21 ప్రభాతవార్త**

హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా దంపతులకు ప్రశాంతినిలయంలో ఘనస్వాగతం లభించింది. శనివారం రాత్రి గవర్నరన దంపతులు ప్రశాంతినిలయానికి చేరుకొన్నారు. గురుపౌర్ణమి వేడుకలలో పాల్గొనటానికి వచ్చిన గవర్నర్‌కు సత్యసాయి ట్రస్ట్ సభ్యులతో పాటు శాంతిభవన్‌లో మేజేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, జిల్లా కలెక్టర్ టియస్ చేతన్, ఎస్పీ రత్న, అదనపు ఎస్పీ విష్ణు మాజి మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, కోనంకి గంగాధర్ నాయుడు, తదితరులు స్వాగతం పలికారు. రాత్రి గవర్నర్ దంపతులు అక్కడే బస చేశారు. ఆదివారం ఉదయం గురుపౌర్ణమి వేడుకలలో గవర్నర్ పాల్గొన్నారు. ఆదివారం మధ్యాహ్నం ఇక్కడ నుండి బెంగుళూరుకు కారులో బయలుదేరి వెళ్లారు గవర్నర్‌కు ఎస్పీ రత్న, ఆర్డీఓ భాగ్యరేఖ, డిఎస్పీ వాసుదేవన్, విజయ్‌కుమార్, తహసిల్దార్ వేణుగోపాల్ తదితరులు ఘనస్వాగతం పలికారు.

# అలరించిన పౌర్ణమి వేడుకలు..

- వేకువజామునే ఆలయాలకు పోటెత్తిన భక్త సందోహం..
- సాయినాథున్ని దర్శించుకున్న ప్రముఖులు



సాయినాథుని దర్శించుకున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



సాయినాథున్ని దర్శించుకున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

**మడకశిర టౌన్, జులై 21 ప్రభాతవార్త**

మడకశిర పట్టణంలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి పురస్కరించుకుని భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి క్యూ లైన్‌లో బారులు తీరారు. సాధారణ భక్తుల మాదిరిగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో కలసి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే అన్నదానం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో రక్తదాతలను పరామర్శించిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, గురుపౌర్ణమి వేడుకలను ప్రజలు ఆదివారం భక్తి శ్రద్దలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా షర్డిసాయి ఆలయాలు అఖండ సాయినామస్మరణతో మారుమోగాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, వైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జ్ ఈరలక్కప్ప తదితర ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో ఏ పనికైనా పైసలు

- అవినీతికి కేరాఫ్‌గా మారిన కార్యాలయం
- ఓ ఉన్నతాధికారి పదవీ విరమణకు రూ.లక్షల్లో వసూళ్లు
- అడ్డుఅదుపులేని ప్రయివేటు ఆస్పత్రుల ఆగడాలు
- బజారులో యథేచ్ఛగా లింగనిర్ధారణ పరీక్షలు
- అన్నీ తెలిసినా పట్టించుకోని ఉన్నతాధికారులు

**అనంతపురం, జులై 21, ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం జిల్లాలోని డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయం అవినీతి, అక్రమాలకు కేరాఫ్‌గా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏ పనికైనా పైసలు ఇవ్వనిదే పని చేయరన్న విమర్శలున్నాయి. గత నెలలో ఓ డిపార్టుమెంటుకు సంబంధించిన ఉన్నతాధికారి పదవీ విరమణ పొందారు. ఆయన పదవివిరమణ కార ్యక్రమం పేరుతో జిల్లాలోని ఒక్కో ప్రయివేటు ఆస్పత్రి నుంచి రూ.5వేలు నుంచి రూ.10 వేల వరకు అక్రమంగా వసూలు చేసినట్టు సమాచారం. డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలోని కొందరు అవినీతి సిబ్బంది వల్ల ప్రయివేటు ఆస్పత్రుల యజమాన్యాలు ఆడిందే ఆటగా... పాడిందే పాటగా సాగుతోంది. బజారులో యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఇదంతా కొందరు అధికారుల అండతోనే సాగుతున్నట్టు సమాచారం. అన్నీ తెలిసినా కొందరు ఉన్నతాధికారులు కాసులకు కక్కుర్తి పడి ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**అవినీతికి కేరాఫ్‌గా కార్యాలయం**

డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయం అవినీతి, అక్రమాలకు కేరాఫ్‌గా మారుతోంది. ప్రతి పనికీ ఓ రేటు ఉంటోంది. పైగా కొన్ని ప్రయివేటు ఆస్పత్రుల యజమాన్యులు అయితే నెలనెలా మామూళ్ల ఇస్తుండడంతో వారు నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రులను నడుపుతున్నా పర్యవేక్షణ చేయడం లేదు. దీంతో రోగుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. వందల రూపాయల్లో కావాల్సిన ఆస్పత్రి బిల్లు వేల రూపాయల్లో అవుతోంది. స్కానింగ్ సెంటర్లు, బ్లడ్ బ్యాంక్‌కు ఇలా ప్రతి చోటా డిఎంఅండ్‌హెచ్‌వో అధికారులు అందినంత దోచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పలు కేసుల్లో సీజ్ చేయబడిన స్కానింగ్ మిషన్లు ఇతరత్రా మరోకరికి ఇచ్చి అక్రమంగా గర్భనిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొత్తగా ఆస్పత్రుల ఏర్పాటుకు అనుమతులు, పాత ఆస్పత్రులకు రెన్యూవల్, స్కానింగ్ సెంటర్ల ఏర్పాట్లు ఇలా ప్రతి పనికీ డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలంయలో ఓ ఉన్నతాధికారి లావాదేవీలు జరుపుతున ్నట్టు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. వసూళ్ల అయిన మొత్తంలో సింహభాగం ఆ కార్యాలయ బాస్‌కు వెళ్తోందని అక్కడ పని చేసే సిబ్బంది చెబుతున్నారు.

**ఓ ఉన్నతాధికారి పదవి విరమణకు రూ.లక్షల్లో వసూళ్లు...**

గత నెల ఓ డిపార్టుమెంటుకు సంబంధించిన ఉన్నతాధికారి పదవి విరమణ పొందారు. దీనికి గాను జిల్లాలోని అన్ని ప్రయివేటు ఆస్పత్రుల యజమాన్యం నుంచి రూ.5 వేల నుంచి రూ.10 వేల రూపాయల వరకు ముకు ్కపిండి వసూళ్లు చేసినట్టు విమర్శలున్నాయి. అనంతపురం నగరంలోనే 130 పైన ప్రయివేటు ఆస్పత్రులు ఉన్నాయి. ఇక్కడ ఒక్కొక్క ఆస్పత్రి నుంచి రూ.10వేలుఅనుకున్నా సుమారు 13లక్షల రూపాయల పైనే వసూళ్ల అయ్యాయి. ఇక జిల్లా వ్యాప్తంగా అంటే రూ.లక్షల్లో వసూలు చేసి ఆ ఉన్నతాధికారి పదవి విరమణను వైభవంగా నిర్వహించినట్టు తెలుస్తోంది. మిగిలిన సొమ్మును అక్కడి అధికారులే వాటాలు వేసుకుని పంచుకున్నట్టు తెలుస్తోంది.

**అక్రమంగా స్కానింగ్ సెంటర్లు...**

అనంతపురం నగరంలో అక్రమంగా స్కానింగ్ సెంటర్లను రెసిడెన్షియల్ ఏరియాలో అనధికారికంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు యథేచ్ఛగా సాగుతున్నాయి. చాలా చోట్ల కొందరు తమది ఫ్యామిలీ అని ఇంటిని అద్దెకు తీసుకుంటున్నారు. ఓ ఆస ్పత్రిలో చిన్న చిటీలో రాయించుకోడం , ఫలానా కాలనీకి ఓ వ్యక్తి రహస్యంగా తీసుకెళ్లి... అద్దెకు ఉంటున్న ఇంటిలో స్కానింగ్ చేయించడం అంతా గుట్టుచప్పుడు కాకుండా సాగిస్తున్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలకు అయితే రూ.35 వేల నుంచి రూ.45 వేల వరకు వసూళ్ల చేస్తున్నారు. నగరంలోని ఎన్టీఆర్ రోడ్డు సర్కిల్‌లోని రోశయ్య విగ్రహం వద్ద భాగ్యనగర్‌లో ఓ నర్సు ఇంటిని అద్దెకు తీసుకుని లింగ నిర్ధారణ పరీక్ష చేస్తున్నట్టు సమాచారం. ఈ విషయం మీడియాకు తెలిసిన వెంటనే అక్కడి నుంచి స్కానింగ్ యంత్రాన్ని మాయం చేశారు. కంప్యూటర్ మానిటర్ సైజులో ఉండే స్కానింగ్ యంత్రం, రెండు ట్యూబులను ఒక అట్ట పెట్టెలో పెట్టుకుని మరో చోటికి తరలించి మాయం చేశారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలిపినా నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడంపై పలు విమర్శలు వస్తున్నాయి. డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో పని చేసే కొందరు అధికారులే ఇలాంటి అనధికారిక స్కానింగ్ సెంటర్లను డబ్బులకు కక్కుర్తి పడి నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి స్కానింగ్ సెంటర్లు నగరంలో సుమారు 5 నుంచి 7 వరకు ఉన్నట్టు తెలుస్తోంది. ప్రతి రోజూ 20 నుంచి 35 మందికి స్కానింగ్ చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఒక్కొక్కరి నుంచి 45 వేల రూపాయలు వసూలు చేయగా ఇందులో సగం వాటా డబ్బు ఆ కార్యాలయ సిబ్బందికి చేరుతోందని పలువురు బహిరంగంగానే చెబుతున్నారు. కొన్ని ఆస్పత్రులలో పని చేసే నర్సులు వారి సొంత ఇంట్లో స్కానింగ్ సెంటర్లను నిర్వహిస్తునా ్నరనే ఆరోపణలు ఉన్నాయి. పలు కేసుల్లో పట్టుబడిన, సీజ్ చేసిన స్కానింగ్ యంత్రాలతో లింగ నిరా ్ధరణ పరీక్షలు చేస్తున ్నట్టు తెలుస్తోంది. ఒక వైపు ప్రయివేటు ఆస్పత్రుల యజమాన్యాల నుంచి, మరో వైపు ఏదో ఒక కార్యక్రమం పేరు చెప్పి వసూళ్ల దందా, ఇంకో వైపు అక్రమ స్కానింగ్ సెంటర్లతో అక్రమార్జనతో లక్షల రూపాయల్లో అవినీతి, అక్రమాలకు డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో ఓ కింగ్ మేకర్ అధికారి తెరలేపినట్టు సమాచారం.

**అడ్డుఅదుపులేని ప్రయివేటు ఆస్పత్రుల ఆగడాలు**

డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో కొందరు అధికారుల తీరు వల్ల కొన్ని ప్రయివేటు ఆస్పత్రుల యజమాన్యాల ఆగడాలు మితిమీరాయి. కేవలం రూ.వందల్లో ఉన్న బిల్లులను వేలల్లో నిబంధనలకు విరుద్ధంగా రోగుల నుంచి వసూళ్ల చేస్తున్నట్టు సమాచారం. నిబంధనల విరుద్ధంగా ఆస్పత్రులను న డుపుతున్నా అధికారులు స్పందించడం లేదు. కొన్ని ఆస్పత్రుల అనుమతులు ఒకరి పేరు మీద, నడిపేది మాత్రం మరోకరు ఉంటున్నారు. ప్రయివేటు ఆస్పత్రుల్లో పని చేసే డాక్టర్లు కూడా నిబంధనలకు విరుద్ధంగా రోగులకు వచ్చిరాని జ్ఞానంతో వైద్యం చేస్తున్నారు. దీంతో చాలా మంది రోగులు తమ ప్రాణాలను కోల్పోతున్నారు. రెండు సంవత్సరాల కాలంలో సుమారు పదుల సంఖ్యలో వైద్యం వికటించి, ఆస్పత్రి యజమాన్య నిర ్లక్ష్యంతో చాలా మంది చనిపోయారు. దీని పట్ల డిఎంఅండ్‌హెచ్‌వో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సరైన విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదు. చాలా కేసులు రోగుల బంధువులతో మాట్లాడి రాజీ అవుతున్నాయి. కొన్ని కేసుల్లో మాత్రమే విచారణ చేస్తున్నా... ఆ విచారణ కమిటీ సభ్యులు ఆ ఆస్పత్రుల యజమాన్యం ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి బోగస్ రిపోర్టు ఇస్తున్నట్టు సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అవినీతికి అడ్డాగా మారిన డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయాన్ని దారిన పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# బాబా ప్రేమతత్వ సూక్తులే శ్రీసత్యసాయి మిషన్‌ను 140 దేశాలకు విశదీకరించాయి

- హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివప్రతాప్ శుక్ల





గురుపౌర్ణమి వేడుకల్లో మాట్లాడుతున్న హిమాచల్ ప్రదేశ్ గరవ్నర్ శివప్రతాప్ శుక్ల ,బాబా మహాసమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరుపుతున్న గవర్నర్ దంపతులు

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 21, ప్రభాతవార్త ప్రతినిధి:**

భగవాన్ సత్యసాయి బాబా ఆచరించిచూపిన 'నర సేవయే..నారాయణ సేవ' అనే ప్రేమతత్వ సూక్తులే శ్రీసత్యసాయి మిషన్‌ను 140 దేశాలకు విశదీకరించాయని హిమాచల్ ప్రదేశ్ గరవ్నర్ శివప్రతాప్ శుక్ల పేర్కొన్నారు. ఆదివారం ఉదయం సాయి సన్నిధిలో గురు పౌర్ణిమి వేడుకల యందు హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ సతీసమేతంగా సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. తొలుత గవర్నర్ దివ్యాంగ అనంతరం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ శుక్ల మాటాల్డఉతూ, దేశ వ్యాప్తంగా గురుప్ణామి వేడుకలు ఎంతో పవిత్రంగా జరుపు కుంటున్నారని, సత్యసాయి అనుగ్రహం వల్ల తాను ఇక్కడ జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అందరినీ ప్రేమించి అందరికీ సేవ చేయాల్సిన ఆవశ్యకతను బాబా నొక్కి చెప్పారని, ప్రపంచం మొత్తం ఐక్యత కోరుకుంటున్నదన్నారు. విశ్వాసాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెబుతూ గురువు యొక్క పాదపద్మముల వద్ద తనను తాను సమర్పించుకున్నప్పుడే గురువు యొక్క ఆశీర్వాదం అంతర్లీనంగా వస్తుందని, అది మనస్సును తాకినప్పుడు మనిషి తన శరీర అనుభూతిని కోల్పోతాడన్నారు. చాలా కాలం తరువాత తాను ప్రశాంతి నిలయం చేరుకోగల గొప్ప సందర్భం, అవకాశం తనకు కల్పించినందుకు గవర్నర్ ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అందరికీ సేవ చేస్తూ, అందరినీ విముక్తులను చేస్తూ ఎదగడానికి ఇక్కడికి వచ్చామని, జీవితంలో ఏదిఅవసరమో అది మాత్రమే భగవంతుడి నుండి వెతకాలని, మనకు ఏది ఏయ్యమైన, అవసరమైన వాటినిఆయనప్రసాది స్తాడన్నారు. కావున ప్రతి ఒక్కరూ నైతిక విలువలు తెలుసుకుంటూ బాబా బోధనలు పాటించి సన్మార్గంలో పయనించాలని గవర్నర్ హితవుపలికారు. వచ్చే యేడాది భగవాన్ సత్యసాయి బాబా 100వ జన్మదిన వేడుకలలో భాగంగా శ్రీసత్యసాయి దివ్యాంగ జనసేవ జన్ కార్యక్రమంను తన చేతుల మీదుగా ఈ పవిత్ర వేడుకలలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిదిధులు చక్రవర్తి, నాగానంద్, డా.మోహన్, రవ్యూకో హీరా, మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.


**హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌కు ఘనస్వాగతం, ఘన వీడుకోలు :** ప్రశాంతి నిలయంకు రెండు రోజుల పర్యటన నిమిత్తం పుట్టపర్తి విచ్చేసిన హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివప్రతాప్ శక్లకు పలువురు అధికారులు, నాయకులు ఘనంగా స్వాగతం, వీడ్కోలు పలికారు. శనివారం రాత్రి పుట్టపర్తి చేరుకున్న గవర్నర్ దంపతులకు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎస్‌పి వి.రత్న, శ్రీసత్యసాయి సెంట్రల ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర , అడిషనల్ ఎస్‌పి ఎన్.విష్ణులు ఘనంగాస్వాగతం పలికారు. అలాగే ఆదివారం మధ్యాహ్నం పుట్టపర్తి ప్రశాంతి నియలంలోని శాంతిభవన్ అతిథిగృహం వద్ద గవర్నర్‌కు ఎస్‌పి వి.రత్న, ఎఎస్‌పి విష్ణు, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఎస్‌పి వాసుదేవన్, ఏఆర్‌డిఎస్‌పి విజయ్‌కుమార్, కదిరి డిఎస్‌సి శ్రీలత, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధులు, తహశీల్దార్ వేణుగోపాల్, ప్రోటోకాల్ తహశీల్దార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లైసెన్సు రద్దు..!

- బ్యాకింగ్ వ్యాపారం నిలిపివేసి బ్యాంకు మూసివేతకు ఆదేశం
- ఉత్తర్వులు వెలువరించిన రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
- బ్యాంకుకు త్వరలోనే జరుగనున్న లిక్విడేటర్ నియామకం



ఉరవకొండలోని ది ఉరవకొండ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన ఉత్తర్వులు



**ఉరవకొండ, జూలై 21 ప్రభాతవార్త**

90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కల్గిన ఉరవకొండ పట్టణంలోని ఉరవకొండ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లైసెన్సు రద్దు అయింది. ఈ మేరకు రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు వెలువరించింది. జూలై 20వ తేదీ నుండి బ్యాంకింగ్ వ్యాపారాన్ని పూర్తిగా నిలిపివేసింది. బ్యాంకును మూసివేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని, బ్యాంకుకు లిక్విడేటర్‌ను నియమించాలని ఆంధ్రప్రదేశ్ సహకార కమీషనర్, రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీ ఇదివరకే కోరిన నేపధ్యంలో రిజర్వు బ్యాంకు ఈ మేరకు ఉత్తర్వులు వెలువరించింది. బ్యాంకులో తగిన మూలధనం, సంపాదన అవకాశాలు లేకపోవడంతో బ్యాంకింగ్ రెగ్యూలేషన్ యాక్ట్ 1949లోని సెక్షన్ 56లోని సెక్షన్ 11(1), సెక్షన్ 22 (3) (డి) నిబంధనలకు అనుగుణంగా లేని కారణంగా, బ్యాంకు కొనసాగింపు మూలంగా దాని డిపాజిటర్ల ప్రయోజనాలకు హానికరమని భావించి ఈ చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల పేర్కొంది. బ్యాంకులో ఎంత డిపాజిట్ ఉన్నా ఒక డిపాజిటర్‌కు 5 లక్షల రూపాయలు మాత్రమే డీఐసీజీసీ (డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్) ద్వారా చెల్లించనున్నారు. వివరాల్లోకి వెళితే...

ఉరవకొండ పట్టణంలో 1934 సంవత్సరంలో కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఏర్పాటైంది. అంచెలంచెలుగా ఎదుగుతూ గత 2007లో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా గుర్తింపు పొంది 4,700 మంది వరకు రిజిస్టర్ సభ్యులతో దాదాపు 14 కోట్ల రూపాయల వరకు టర్నోవర్‌కు చేరుకుంది. అయితే పాలకవర్గాల నిర్వహణలోపం, బోగస్ రుణాలు, రికవరీల్లో అక్రమాలతో గత 10 సంవత్సరాలుగా బ్యాంకు నష్టాల్లో కూరుకుపోయింది. ఈ క్రమంలోనే బ్యాంకు మనుగడ ప్రశ్నార్థకమైంది. ఫలితంగా 2021 సెప్టెంబర్ నుండి బ్యాంకులో లావాదేవీలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈక్రమంలో బ్యాంకు విశాఖ కో ఆపరేటివ్ బ్యాంకులో విలీనానికి ప్రతిపాదనలు వెళ్లిన పరిస్థితుల్లోనూ గత ఏడాది జనవరిలో పాలకవర్గ ఎన్నికలు నిర్వహించగా పోలింగ్ అవసరం లేకుండా ఎన్నిక ఏకగ్రీవమైంది. గత ఏడాది ఫిబ్రవరి 24న ఆర్బీఐ విడంగులాంటి సందేశం పంపుతూ బ్యాంకు మనుగడ సాధించాలంటే 2 కోట్ల రూపాయలు షేర్ క్యాపిటల్ (మూలధనం) సేకరించాల్సి ఉంటుందని ఇందుకోసం 6 నెలలు అనగా ఆగస్టు 24 వరకు గడువు విధించింది. అప్పటి వరకు రుణాల సేకరణగా వచ్చిన మొత్తాన్ని డిపాజిటర్లకు రోజుకు కేవలం 5 వేల రూపాయల వంతున చెల్లించేలా దిశా నిర్దేశం చేసింది. అయితే పాలకవర్గం ప్రయత్నాలు సఫలీకృతం కాకపోగా కేవలం 15 లక్షలు మాత్రమే షేర్ క్యాపిటల్ సేకరించగలిగింది. ఆర్బీఐ ఇచ్చిన గడువు ముగియగానే డబ్బు చెల్లిస్తామని పాలకవర్గం డిపాజిటర్లకు హామీ ఇచ్చి వుండగా ఆర్‌బీఐ షేర్ క్యాపిటల్ సేకరణకు పాలకవర్గానికి మరో 3 నెలలు గడువు నవంబర్ 24 వరకు ఇచ్చింది. అయితే ఆలోపు ఆర్‌బీఐ నిర్ధేశం మేరకు షేర్ క్యాపిటల్ సేకరించడం అసాధ్యమని భావించిన పాలకవర్గం ఆర్‌బీఐలోని సెక్యూరిటీ డిపాజిట్ 2.94 కోట్లను వెనుక్కు తెచ్చి 1,300 మంది డిపాజిటర్లకు ఎఫ్‌డీలు, ఆర్డీలు, సీసీల మొత్తం 4.2 కోట్ల రూపాయలు సెటిల్ చేయాలని ప్రయత్నించింది. ఈక్రమంలోనే టౌన్ బ్యాంకు లైసెన్సును వెనక్కు తీసుకొని సెక్యూరిటీ డిపాజిట్ సొమ్ము 2.94 కోట్ల రూపాయలు వెనక్కు ఇవ్వాలని కోరుతూ గత ఏడాది నవంబర్ 30వ తేదీన జరిగిన సమావేశంలో డిపాజిటర్లతో ఏకగ్రీవ తీర్మాణం చేసి రిజర్వు బ్యాంకుకు ప్రతిపాదనలు పంపగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి. త్వరలోనే బ్యాంకుకు లిక్విడేటర్ నియామకం జరుగనుండగా ఆయన ఆధ్వర్యంలో ఇకపై డిపాజిటర్లకు చెల్లింపులు జరుగనున్నట్లు సమాచారం.

**పాలకులకు పట్టని ఉరవకొండ టౌన్ బ్యాంకు:**

ఉరవకొండ పట్టణంలో సుదీర్ఘ చరిత్ర కల్గిన కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు మూతబడకుండా పాలకులు చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారితీస్తోంది. 93 సంవత్సరాలపాటు సేవలందించిన బ్యాంకులో 2021 సెప్టెంబర్ నుండి లావాదేవీలు పూర్తిగా నిలిచిపోగా గత ఏడాది ఫిబ్రవరి 24న ఆర్బీఐ బ్యాంకు మనుగడ సాధించాలంటే 2 కోట్ల రూపాయలు షేర్ క్యాపిటల్ (మూలధనం) సేకరించాల్సి ఉంటుందని ఇందుకోసం 6 నెలలు విధించింది. నాటి నుండి నేటి వరకు కూడా బ్యాంకు మూతబడకుండా ప్రస్తుత పాలకవర్గం చేసిన ప్రయత్నాలు సఫలీకృతం కాలేదు. పాలకులు బ్యాంకులో షేర్ క్యాపిటల్ పెట్టించి బ్యాంకును కొనసాగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు - డిఎస్పీ



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ బి.వెంకట శివారెడ్డి

**శింగనమల, జులై 21 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ బి.వెంకట శివారెడ్డి హెచ్చరించారు. ఆయన ఆదివారం మండల కేంద్రంలోని శింగనమల పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా ప్రశాంతంగా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అన్నివర్గాల ప్రజలసహకారం తీసుకుని శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ఎక్కడైనా అసాంఘీక కార్యక్రమాలు జరుగుతుంటే తమకు సమాచారం అందిస్తే వారిపైన చర్యలు తీసుకుని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం సిఐ శ్రీధర్ మాట్లాడుతూ.. మొహరం పండుగ సందర్భంగా మండల పరిధిలోని జులా కాలువ గ్రామంలో ఈ నెల 18వ తేదిన కొందరు వ్యక్తుల మధ్య గొడవ జరిగిందని, అందులో భాగంగా శింగనమల గ్రామానికి చెందిన వ్యక్తికి జులా కాలువ గ్రామానికి చెందిన వ్యక్తికి మధ్య ఘర్షణ జరిగి, అదే ఘర్షణను మనస్సులో పెట్టుకుని శనివారం రాత్రి శింగనమలకు చెందిన కొందరు యువకులు జులా కాలువ గ్రామానికి వెళ్లి ఘర్షణకు పాల్పడటంతో ఈ ఘర్షణలో పలువురికి గాయాలైనట్లు ఆయన తెలిపారు. శింగనమలకు చెందినమునికుమార్ ఫిర్యాదు మేరకు జులా కాలువ గ్రామానికి చెందిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు, జులా కాలువ గ్రామానికి చెందిన కల్లు రంగన్న ఫిర్యాదు మేరకు శింగనమలకు చెందిన 9 మంది, మరొక ఇద్దరిపై మొత్తం 11 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో శింగనమలకు చెందిన వారిలో నర్సింహులుకు తలకు తీవ్ర గాయం, దాదుకు చేయి విరిగిందని, నందకిషోర్‌కు శరీరంపై గాయాలు అయినట్లు ఆయన తెలిపారు. జులా కాలువ గ్రామానికి చెందిన కల్లు రంగన్నకు తలకు, నాగచంద్రయ్యకు తలకు, నాగేంద్రకు తలకు, కిరణ్‌కు శరీరంపైన గాయాలైనట్లు వీరు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా గానీ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ చంద్రశేఖర్, వారి సిబ్బంది పాల్గొన్నారు.





ఘర్షణలో గాయపడ్డ దాదు, ధ్వంసమైన ద్విచక్ర వాహనం

03ATP21_03ATP21.qxd 21-07-2024 PM 10:39 Page 1



## ఐటిఐ అడ్మిషన్ల గడువు 24 వరకు

అనంతపురం న్యూటౌన్, జులై 21 ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని ఐటిఐలలో అడ్మిషన్లు పొందడానికి ఈ నెల 24 వరకు తేదీ గడువు ఉందని, దరఖాస్తు ఆన్‌లైన్‌లో సమర్పించాలని జిల్లా కన్వీనర్, ప్రభుత్వ బాలుర ఐటిఐ ప్రిన్సిపాల్ రామూర్తి పేర్కొన్నారు. ఐటిఐ.ఎపి. జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా దగ్గరలోని ప్రభుత్వ ఐటిఐలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయించు కోవాలన్నారు. అలా చేయించుకున్న వారు మాత్రమే కౌన్సిలింగ్‌కు హాజరయ్యే అవకాశం పొందుతారు.

జిల్లాలోని ప్రభుత్వ ఐటిఐలలో జులై 27న, ప్రైవేట్ ఐటిఐలలో 29-7-2024న కౌన్సిలింగ్ నిర్వహిస్తారని, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయించుకున్న ప్రతి అభ్యర్థి ఆయా తేదీల్లో కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు.

## గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా గుడికి పోటెత్తిన భక్తులు



ప్రత్యేక అలంకరణలో శిరిడి సాయిబాబా మూలవిరాట్



సాయి బాబా దర్శనానికి పొటెత్తిన భక్తులు



సాయిబాబా ఆలయానికి విరాళాలు అందజేస్తున్న భక్తులు

నల్లచెరువు, జూలై 21, ప్రభాతవార్త:

గురుపౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని శిరిడి సాయి బాబా ఆలయం నందు శ్రీదత్త సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, అ ర్చనలు, గణపతి పూజ, కలశ పూజ, దంపతులచే శ్రీసత్యనారా యణ స్వా మి వ్రతం నిర్వహించారు. ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజల అనం తరం భక్తులకు దర్శనమిచ్చారు. సాయి బాబా దర్శనానికి నల్ల చెరువు గ్రామం నుండే కాకుండా మండలంలోని వివిధ గ్రామాల నుండి స్వామి వారి దర్శనం కోసం భక్తులు పోటేత్తారు. భక్తులు షిరిడి సాయినాథుడిని దర్శనం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం హారతి మొదలు మంగళ వాయిద్యాలతో, చెక్క భజనలతో సాయిబాబా కీర్త నలు, ఉత్సవ విగ్రహం గుడి ప్రాంగణంలో ప్రాకారోత్సవం నిర్వహించారు. సాయంత్రం 6 గంట లకు దూప,దీప, హారతులతో సాయి బాబాకు పల్లకి సేవ, 8 గంటలకు శేష హారతితో కార్యక్రమాలతో ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో నల్లచెరువు మండలంలోని దత్త సాయి సేవా సమితి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గీతా మందిరం నందు ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



శ్రీకృష్ణుడి మూలవిరాట్



దాదం కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దాదం శివారెడ్డి

నల్లచెరువు, జూలై 21, ప్రభాతవార్త:

గురుపౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని గీతామందిరం నందు ఆలయ అధ్యక్షులు దాదం శివారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు సుబ్రమణ్య ంస్వామి, సురేష్ స్వామి అర్చకులచే మంగళ స్నానాలు,గంధం, కుంకుమ,పాలాభిషేకాలు, అర్చనలు, నైవేద్యాలతో ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం శ్రీకృష్ణుడిని దర్శించు కునేందుకు నల్లచెరువు నుండే కాకుండా మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా కమ్మవారిపల్లికి చెందిన దాదం శివారెడ్డి కుటుంబ సభ్యులు అమెరికాలో ఉద్యోగం నిర్వహిస్తున్న దాదం మధుసూధన్‌రెడ్డి, బయపు రెడ్డిలు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ఆలయం ప్రాంగణంలో రేకుల షెడ్డుకు తమ వంతు విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం తాము ఎల్లవేళలా సహకరిస్తామని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దామ అమర్నాథ్‌రెడ్డి, నరసింహారెడ్డి, రొద్దం విజయ్‌కుమార్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మార్కాపురం మండలం తిప్పాయపాళెం వద్ద అనంతపురం వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్ గేదెలను ఢీ కొని బోల్తా

అనంతపురం, జులై 21 ప్రభాతవార్త బ్యూరో




ప్రమాదానికి గురైన బస్సు

మార్కాపురం మండలం తిప్పాయపాళెం వద్ద అనంత పురం వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్ గేదెలను ఢీ కొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ధర్మవరంకు చెందిన గజ్జల శివయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మరొక్కరికి తీవ్ర గాయాలు కావడంతో ఒంగోలుకు తరలించారు. మ రో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్ర మా దం జరిగిన సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ప్రయా ణిస్తున్నట్లు తెలిసింది. స్వల్ప వేగంతో బస్సు బోల్తా పడటంతో ప్రయాణి కులు వెంటనే బయటికి వచ్చి వారి గమ్య స్థానాలకు వేరే వాహనాల్లో తరలి పోయారు.

## ఘనంగా శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో పూజలు

అమడగూరు, జూలై 21 ప్రభాతవార్త

మండలంలోని అమడగూరు, జెకెపల్లి గ్రామాల్లో వెలసిన శ్రీషిరిడ సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని అమడగూరు పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇతర గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. అదేవిధంగా కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీకోదండరామస్వామి, శ్రీఅభయాంజనేయస్వామి, మహమ్మదాబాద్ పిచ్చలకొండ వీరాంజనేయ స్వామి, అమడగూరు శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంతో పాటు పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయాల్లో సైతం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు గురురాఘవేంద్ర, నందన్‌స్వామిలు అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులకు పంచామృతం, తీర్థప్రసాదాలను అందచేశారు.

## గురువును సత్కరించిన బిజెపి పట్టణాధ్యక్షులు

తాడిపత్రిఅర్బన్, జూలై 21 ప్రభాతవార్త



గురువుకు పాదాభివందనం చేస్తున్న ఆంజనేయులు

తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువును బిజెపి పట్టణాధ్యక్షులు ఆంజనే యులు సత్కరించి పదాభివందనం చేశారు. గురుపూర్ణిమను పురస్కరి ంచుకుని ప్రకాశం మున్సిపల్‌హైస్కూల ్‌లో తనకు విద్యను బోధించిన ఉపా ధ్యాయులు ఎన్.నటరాజును శాలువాతో సత్కరించి ఆయనకు పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందారు. ఈ సంద ర్భ ంగా ఆంజనేయులు మాట్లాడుతూ గురు బ్రహ్మః, గురుఃవిష్ణుః గురుర్దేవో మహేశ్వరః అని గురువుకు త్రిమూర్తులతో సరి సమానమైన స్థానాన్ని ఇచ్చిన గొప్ప సంస్కృతి మనద న్నారు. మాతృదే వోభవ ! పితృదేవోభవ ! ఆచార్యదేవో భవ అని తల్లిదండ్రుల తరువాత ఆ బాధ్యతను గురువుకు పంచిన గొప్ప సాంప్రదాయం మనదన్నారు. మనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు మనం ఎప్పటికి రుణపడి వుంటామని ఆయన పేర్కొన్నారు.

## శాకాంబరీదేవిగా శ్రీకన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారు



లలిత సహస్రనామపారాయణం చేస్తున్న మహిళా భక్తులు

యాడికి, జూలై 21 ప్రభాతవార్త

యాడికి శ్రీవాసవి కన్యకాప రమేశ్వరిదేవి అమ్మవారు ఆది వారం శాకాం బరీదేవిగా భక్తు లకు దర్శనమిచ్చారు. ఆషాడ పౌర్ణమి సందర్భంగా అమ్మ వారిని శాకాంబరీదేవిగా అలం కరించారు. ఇందులో భాగంగా శ్రీలలిత సహస్రనామ పారాయ ణము, శ్రీసత్య నారాయణ స్వామి వ్రతం 21 మంది దంపతులచేత నిర్వహించారు. అనంతరం ఆర్య వైశ్య సంఘం సభ్యులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాడికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి



దోమల మందు పిచికారి చేస్తున్న దృశ్యం

యాడికి, జూలై 21 ప్రభాతవార

మండలంలోని కోనఉప్పల పాడు గ్రామంలో సర్పంచు రామలక్ష్మమ్మ, రామాంజినే యులు ఆధ్వర్యంలో దోమల మందు పిచికారి చేయించారు. దోమలు ప్రబలకుండా నివారణ చర్యల్లో భాగంగా హైబ్రోక్లోరైడ్, బ్లీచింగ్ పౌడర్ తదితర రసాయ నాలను మురు గుకాలువలు, అ పరిశుభ్రమైన మురుగ ునీటి కుం టల్లో పిచికారి చేయించారు.

వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచు తెలిపారు. ప్రజలు సీజనల్‌వ్యాధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని ఆమె కోరారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

### - భక్తులతో పోటెత్తిన శ్రీసాయినాథుని ఆలయాలు



శ్రీశిరిడిసాయిబాబాను అలంకరించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జూలై 21 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణ సమీప ంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో ఉదయం కాకడహారతి, మహాన్యాసపూర్వక ఏకాదశవార రుద్రాభిషేకము, వివిధ రకముల ఫలములచే అభిషేకము, మహాపూర్ణాహుతి, మహామంగ ళహారతి, బ్రాహ్మణ ఆశీర్వచనము, శ్రీసాయి సత్యవ్రతము నిర్వహించారు. హాజరైన భక్తు లకు అన్నప్రసాద వితరణ గావించారు. సాయంత్రం ధార్మిక ఉపనా ్యసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పల్లకిసేవ, తదితర పూజా కార్యక్ర మా లు నిర్వహించారు. అలాగే సంజీవనగర్‌లో వెలసిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. హాజ రైన భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే టైలర్స్ కాలనీలోని బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న దాన కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుండే పెద్దఎత్తున భ క్తులు ఆయా ఆలయాలకు చే రుకుని శ్రీషిరిడి సాయి బాబా ను దర్శించుకు న్నారు. ఎలా ంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పోలీ సులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరం



పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పుట్లూరు, జూలై 21 ప్రభాతవార్త

మండలంలోని కడవకల్లు గ్రామంలో ఉచిత గర్భకోశ చికి త్సా శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భ ంగా డిఎల్‌డిఎ అనంతపురం జిల్లా కార్యనిర్వహణాధికారి డాక్టర్ టివి సుధాకర్ మాట్లాడు తూ పేయి దూడల పుట్టుకను ఉద్దేశించి లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భదారణ చేసే పథకం ప్రాచుర్యం నిమిత్తం మంచి పశువుల ఎన్నికకు, రైతులకు అవగాహన కొరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1350 రూపాయల విలువ గల రెండు సూదులను 850 రూపాయల సబ్సిడీ పోగా 500 రూపా యలకు ప్రభుత్వం వారు సరఫరా చేస్తున్నారన్నారు. రెండు సూదులు వేసినా కట్టకపోతే 500 రూపాయలను వాపస్ ఇవ్వడం జరుగుతుం దన్నా రు. పొరపాటున కుర్ర దూడ పుడితే 250 రూపాయలు ఇవ్వడం జరుగుతు ందన్నారు. విదేశీ జాతులనే కాకుండా స్వదేశీ జాతులైన గిర్, సాహివాల్, తార్పర్కార్ వంటి కావాల్సిన బ్రీడ్‌లను ఎంపిక చేసేకునే అవకాశం వుండడం, పుట్టేది పేయిదూడ కనుక ఈనునప్పుడు ఆవుకు కష్టం లేకుండా ఈనడం పుట్టే పేయిదూడ చూడి నిలిస్తే 20 శాతం అధిక పాలించే శక్తి కలిగి వుండడం వంటివి ప్రత్యేక లాభదాయకమైన అంశాలన్నారు. భవిష్యత్తులో ఈ లింగ నిర్ధారిత వీర్యము అత్యధిక ప్రాచుర్యం పొందు తోందని గ్రామంలో అత్యధిక పాడి కొరకు పేయి దూడలు మాత్రమే పొందే ఆధునిక సాంకేతిక విప్లవంగా ఈ పథకం మారగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యధికారి డాక్టర్ ఎస్. సువర్ణ, ఎహెచ్‌ఎలు, జిఎంలు, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు



మొక్కలు నాటుతున్న దృశ్యం

పుట్లూరు, జూలై 21 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమో డి ఆదేశాల మేరకు అమ్మ కోసం ఒక చెట్టు కార్యక్రమంలో భాగంగా ఆదివారం బిజెపి నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో మం డల కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు అంకాల్‌రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం రాష్ట్రాన్ని హరితా ంధ్రప్రదేశ్‌గా మార్చడానికి దోహ దపడు తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి వాటిని సంరక్షించాలన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనగా వృక్షాల ను మనం కాపాడితే అవి మనలను కాపా డుతాయన్నారు. కావునా వీటిని దృష్టిలో వుంచుకుని విరిగా మొక్కలు నాటా లని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల ఎస్‌సి మోర్చా మండల అధ్యక్షులు రామ్మోహన్, కేతిరెడ్డి శివారెడ్డి, మండల ఉపాధ్యక్షులు భోగాతి రామచం ద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, బొంత రామాంజనేయరెడ్డి, కె.రామచంద్రారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పుట్లూరు, జూలై 21 ప్రభాతవార్త



ప్రమాదంలో మృతి చెందిన నీలకంఠాచారి

మండలంలోని ఏ.కొండాపురం గ్రామం వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నీలకం ఠాచారి (44) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివ రాల మేరకు నీలకంఠా చారి అనం తపురం నుండి తాడిపత్రి కి కారులో వస్తున్న సమయంలో లారీ ఢీ కొనడంతో నీలకంఠాచారికి తలకు తీవ్ర రక్తగాయాలై మృతి చెందాడ న్నారు. నీలకంఠాచారి ఈ సారి జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. మృతునికి వివాహమై 10 సంవత్స రాలైంది. ఇంకా సంతానం లేదు. మృ తుని భార్య అనిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



శ్రీషిరిడిసాయిబాబాను ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

యల్లనూరు, జూలై 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూ రిబా గురుకుల పాఠశాల ఎదు రుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయం లో గురుపౌర్ణమి వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆల యాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరి ంచారు. ఉదయం బాబాకు అర్చకులు అభిషే కాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవి ధంగా మధ్యాహ్నాహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలతో పాటు హా జరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీషిరిడ సాయినాథున్ని దర్శించుకున్నారు. ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు



పెద్దమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరిం చిన దృశ్యం

యాడికి, జూలై 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మెయిన్‌బజార్ సమీపంలో వెలసిన శ్రీపెద్దమ్మతల్లికి ఆదివారం ఆషాడపౌర్ణమి సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తగా ఏర్పాటు చేయించిన అమ్మవారి వెం డి కవచమును మేళతాళాలు, భాజాభజంత్రీలతో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి పంచామృతాభిషేకము, నూతన వస్త్రాలు సమర్పించారు. పెద్దమ్మతల్లి భజనలు, లలిత సహస్రనామ పారా యణము, కుంకుమార్చనలు, సహస్రదీపాలంకరణ, తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శిం చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



అమ్మవారి వెండి కవచమును ఊరేగింపుగా తీసుకొస్తున్న దృశ్యం

## భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు



శ్రీశిరిడిసాయిబాబాను అలంకరించిన దృశ్యం



బాబా దర్శనానికి వెళుతున్న భక్తులు

యాడికి, జూలై 21 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా యా డికి, రాయలచెరువు, నగరూరు, తదితర గ్రామాల్లో ఆదివారం గురుపౌర్ణమి వేడుక లను భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచారు. ఉద యం నుండి సాయిబాబా ఆలయాలకు భక్తులు బారులు తీరారు. తండో పతండాలుగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్ర సాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాడికి సాయి బాబా మందిరంలో రామప్ప అనే భక్తులు సాయిబాబా వేషదారణలో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు.

# అటవీ ప్రాంతంలో ఘనంగా అక్కదేవతల పరుష

## -పాల్గొన్న ఎమ్మెల్యే,మాజీ మంత్రి



కుంకుమార్చన నిర్వహిస్తున్న దృశ్యం

పుట్టపర్తి రూరల్ జులై 21 ప్రభాతవార్త

పుట్టపర్తి మండల పరిధిలోని సుబ్బరాయునిపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో వెలసిన అక్కదేవతల పరుస మహోత్సవం ఆదివారం గ్రామస్తులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి. మాజి మంత్రి పల్లె రఘునాధ్‌రెడ్డి పాల్గొని అక్కదేవతల చుట్టూ ఎడ్లబండిపై ప్రదక్షిణలు చేసి అనంతరం గుడిలో ప్రత్యే పూజలు నిర్వహించారు. ఆలయ అర్యలకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా మాజి మంత్రి, ఎమ్మెల్యేతో అభిమానులు నాయకులు సెల్ఫీలకోసం ఎగబడ్డారు. ఈ సందర్భంగా ఎడ్లబండ్ల పోటీలను నిర్వహించారు. అక్కదేవతల చుట్టూ ఎడ్లబండ్ల ప్రదక్షణలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఏడుగురు చిన్నారులతో అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అక్కదేవతలకు గుడి నిర్వహకులు మూడురోజులపాటు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వ హించారు. ఈ వేడుకలను తిలకించడానికి మండల ప్రజలే కాక, చుట్టు ప్రక్కల మండలాల నుండి పెద్దఎత్తున మహిళు ప్రజలు పా ల్గొన్నారు. ఈ సందర్భ ంగా పెడపల్లి మాజి సర్పం చ్ శ్రీరామ్ నాయక్ భక్తు లకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వేలాది మంది భక్తుల తో పాటు ఆలయ కమిటీ సభ్యులు బొమ్మయ్య, మహ నంద, మనీ, నరసిహప్ప, టిడిపి నాయకులు శ్రీరాంనాయక్, శ్రీరామిరెడ్డి, బెస్త చలపతి, పుల్లప్ప, ఆకుల కుళ్లాయప్ప, వెంకట రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాస జయంతి, సందర్భంగా గంగపుత్రునికి ఘనమైన నివాళి



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం, జులై 21 ప్రభాతవార్త బ్యూరో

గంగపుత్రుడు, గురువులకు గురువు, వేదాలకు మూల పురుషుడు, మహాభారత సృష్టికర్త, వ్యాసపౌర్ణమి, గురుపౌర్ణమిగా పిలవబడుతున్న, వ్యాస మహర్షి జయంతిని ఆదివారం బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో గంగపుత్ర కమ్యునిటీ హాల్, అనంతపురంలో ఘనంగా జరిగింది. ఈసందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బెస్త సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ.. కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, వ్యాసమహర్షి జయంతిని అధికారికంగా జరపాలని, సెలవుదినంగా ప్రకటించాలని, అదే విధంగా అనంతపురం పట్టణంలో వ్యాసమహర్షి విగ్రహం ఏర్పాటు చేయడం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరడమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కెవి. రమణ, గౌరవాధ్యక్షులు చంద్రబాబు, ఉపాధ్యక్షులు బాలన్న, కోశాధికారి నాగేంద్ర, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, నారాయణస్వామి, రామాంజినేయులు, పాపన్న, హరి, సుబ్బరాం ప్రసాద్, శంకర్, మారుతి, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శిక్షా సప్తాహ్ కార్యక్రమం

## - విజయవంతం చేయాలని డిఈఓ బి.వరలక్ష్మి ఆదేశం

అనంతపురం న్యూటౌన్, జులై 21 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ విద్యా మిషన్ (ఎన్ఇపి) -2020 ప్రవేశ పెట్టి 4వ వార్షికోత్సవం పూర్తి అయిన సందర్భంగా ఈనెల 22 నుంచి 28వ తేది వరకు వారం రోజులపాటు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్న ఈ వేడుకల నిర్వహణలో అనంతపురం జ ఇల్లా ముందంజలో ఉండాలని డీఈఓ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మొదటి రోజు ఉపాధ్యాయులు స్థానిక వనరులతో బోధన, అభ్యసన సామాగ్రి తయారు చేసి ప్రదర్శించాలి. రెండోరోజు పునాది అభ్యసన, సంఖ్యాశాస్త్రం, నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం, మూడవ రోజు క్రీడా దినోత్స వం-విద్యార్థులతో క్రీడలు, శారీరక సౌష్టవం ప్రాముఖ్యతను తెలియజేస్తూ క్రీడా పోటీలను నిర్వహించాలి,

4వ రోజు సాంస్కృతిక దినోత్సవం, 5వ రోజు సాంకేతిక నైపుణ్యాల దినోత్సవం, ఆరవరోజు పర్యవరణ పరిరక్షణ సంకల్ప యాత్ర కృత్యా లు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతిపాఠశాలలో శిక్షా సప్తాహ్ కార్యరకమాన్ని నిర్వహించి ప్రతి రోజు కార్యక్రమ నివేదికను, ఫోటోలను ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ కార్యాలయానికి పంపాలన్నారు. ఎంఈఓలు మండలంలోని కార్యక్ర మాలను సేకరణ చేసి జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయానికి గూగుల్ ఫాం ద్వారా ప్రతిరోజు పంపాలన్నారు.

# విద్యా రంగాభివృద్ధిలో ఫోర్టోను భాగస్వామ్యం చేయాలి

## - విద్యాశాఖ మంత్రులకు ఫోర్టో విజ్ఞప్తి



కరణం హరికృష్ణ

అనంతపురం న్యూటౌన్, జులై 21 ప్రభాతవార్త

ఫోర్టో (ఫోరం ఆఫ్ రిజిస్ట్రర్డ్ టీచర్ ఆర్గనైజేషన్స్)తో సమావేశము ఏర్పాటు చేసి విద్యా రంగ అభివృద్ధి, అభ్యున్నతిలో ఫోర్టోను భాగస్వామ్యం చేయవలసిందిగా విద్యాశాఖ మంత్రులకు ప్రకటన ద్వారా చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ అంకాల కొండయ్య, ముఖ్య సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి, మీడియా కన్వీనర్ గరికపాటి సురేష్, అధికార ప్రతినిధులు బోనెల రమేష్, మాగంటి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఫోర్టో (ఫోరం ఆఫ్ రిజిస్ట్రర్డ్ టీచర్ ఆర్గనైజేషన్స్)లో 16 రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాలు సభ్య సంఘాలుగా ఉన్నాయన్నారు. సమస్యలు లేని విద్యా రంగాన్ని ఫోర్టో (ఫోరం ఆఫ్ రిజిస్టర్ టీచర్ ఆర్గనైజేషన్స్) అభిలషిస్తోందని తెలిపారు. విద్యా రంగం అభివృద్ధిలో సంపూర్ణ భాగస్వా మ్యం కావాలని కోరుకొంటోందని వివరించారు. కావున ఫోర్టో భాగస్వామ్య సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, విద్యా రంగ అభివృద్ధి, అభ్యున్నతిలో భాగస్వామ్యం వహించేందుకు తోడ్పడవలసిందిగా కోరారు.

# కార్యదర్శి లక్ష్మినారాయణపై రిపోర్ట్ సిద్ధం చేయడంలో అలస్వత్వం వహిస్తున్నా డియల్‌పిఓ

## డియల్‌పిఓ ఆఫిసులో రిపోర్ట్ సిద్ధం చేస్తున్న విషయాని లక్ష్మినారాయణకు తెలుపుతున్న కిందిస్థాయి సిబ్బంది - రిపోర్ట్ సిద్ధం చేయకుండా పైరవీలు చేస్తున్న కార్యదర్శి లక్ష్మినారాయణ - లక్ష్మినారాయణ ప్రవవర్తనపై చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి చేయాలి

అనంతపురం రూరల్,జూలై21 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహించి గత పాలకులకు వివిధ పనుల రూపంలో పంచాయితీ నిధులన్నీ చెల్లించడంతో మొన్న జరిగిన ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రావడంతో స్థానిక టిడిపి నాయకులు ఇన్‌చార్జ్ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహించే లక్ష్మినారాయణపై నిధులు దుర్వినియోగంపై అధికారులతో విచారణ చేయించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కోరడంతో గత వైసిపిలో పంచాయితీలో నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరడంతో అధికారులు కెకెకాలనీలో గత మూడు సంవత్స రాలుగా జరిగిన పనులకు సంబందించిన యంమమ్ బుక్కులను డియల్‌పిఓ సుమన జయంతి తనిఖీ చేయాలని తీసుకపోవడంతో కార్యదర్శి లక్ష్మినారాయణ ఆయన చేసిన అవినీతి, అక్రమాలు, విధులు దుర్వినియోగం ఎక్కడ బయట పడతాయో అనే ఉద్దేశ్యంతో ఈ నెల 4న సెలవులో వెళ్లిన లక్ష్మినారాయణ కొంతకాలంలో సెలవు పెట్టడం మళ్లి విధులులో చేరడం మళ్లి సెలవు పెడుతూ ఆయన గత మూడు సంవత్సరాల కాలం పాటు ఆయన పంచాయితీలో చేసిన అవినీతి, అక్రమాలపై పైఅధికారులు విచారణ చేయకుండా నిధులు దుర్వినియోగం అయినా లేదా అనే దానిపై రిపోర్ట్ సిద్ధం చేయకుండా లక్ష్మినారాయణ పైరవీలు చేయిస్తుండంతో డియల్‌పిఓ సుమన జయంతి రిపోర్ట్ సిద్ధం చేయడంలో ఆలస్వత్వం చేస్తు రోజులు గడపడం జరుగుతుంది. లక్ష్మినారాయణపై రిపోర్ట్ సిద్ధం చేస్తున్న విషయాన్ని ఆయన దగ్గర పనిచేస్తున్న కొంత మంది కిందిస్థాయి సిబ్బంది సమాచారం ఇస్తుండ ంతో లక్ష్మినారాయణ రిపోర్ట్ సిద్ధం చేయకుండా అధికారులకు అడ్డుపడం జరుగు తుంది. కెకెకాలనీలో లక్ష్మినారాయణ చేసిన నిధులు దుర్వినియోగంపై విచార ణను త్వరగా ముగించి ఆయనపైన చర్యలు తీసుకుని విధంగా ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు తెలియజేయాలని నాయకులు కోరుతున్నారు.

# గ్రామంలోని ప్రతి వాటర్ శుద్ధి కేంద్రాలు ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలి

## మీనరల్ వాటర్ ప్లాంట్ వారిని ఆదేశించిన కెకె కాలనీ పంచాయితీ కార్యదర్శి హెచ్.హిదయతుల్లా



నీటి శుద్ధి కేంద్రాలను పరిశీలిస్తున్న పంచాయితీ కార్యదర్శి హెచ్.హిదయతుల్లా.

అనంతపురం రూరల్,జూలై20ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని ప్రతి మీనరల్ శుద్ధి వాటర్ ప్లాంట్‌లను ఖచ్చితంగా శుభ్రం చేయాలని పంచాయితీ కార్యదర్శి హెచ్.హిదయతుల్లా మీనరల్ వాటర్ ప్లాంట్ యాజమనులను ఆదేశించారు. ఈ ఆయన మాట్లాడుతూ పంచాయితీలోని వాటర్ ప్లాంట్‌లను ఖచ్చితంగా శుభ్రం చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలన్నారు. ప్రజల ఆనారోగ్యాలను కాపాడడం మన భాద్యత అని ఆ విషయంను ప్రతి ఒక్క వాటర్ ప్లాంట్ యజయానులు గుర్తుంచుకుని ప్రజ లకు తాగునీటీని అందించాలన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కొంతమంది మీనరల్ వాటర్ ప్లాంట్‌ను సందర్శించకుండా కాలయాపన చేయడం జరిగిందని ఇప్పటీ నుంచి ఆవిధంగా కాదాని ప్రతి వారం ఖచ్చితంగా గ్రామంలోని మీనరల్ వాటర్ ప్లాంట్లను సందర్శించి తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అంది ంచి వారి ఆరోగ్యలను రక్షించడం జరుగుతుందన్నారు. అనంతర ఆయన గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రా లను తనిఖీ చేశారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్ఈగా కె.సంపత్‌కుమార్



ఎస్ఈగా బాధ్యతలు స్వీకరిస్తున్న సంపత్‌కుమార్

అనంతపురం, జులై 21 ప్రభాతవార్త బ్యూరో

విద్యుత్ శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా కె. న ం వ త్ కు వ మా ర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎగిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ)గా తిరుపతి కార్పోరేషన్ ఆఫీస్ లో పని చేస్తున్న సంపత్ కు మార్ కు ఎస్ఈగా పదోన్నతి కల్పిస్తూ ఉమ్మడి అనంతపురంజిల్లా ఎస్పీడీసీఎల్ ఎస్ఈ గా నియమించారు.

ఈ మేరకు రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. శని వారం ఉదయమే ఆయన బాధ్యతలు స్వీకరిస్తారని తెలిసి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యోగులు విద్యుత్ శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే సాంకేతిక సమస్య కారణంగా బాధ్యతల స్వీకరణ విషయంలో కాస్త గందర గోళం ఏర్పడింది. చివరకు ఆదివారం మ ధ్యాహ్నం ఆయన ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించారు.

# గురుపౌర్ణమి సందర్భంగ రాతిదూలం లాగుడు పోటీలు



బహుమతులు అందజేస్తున్న రామలింగారెడ్డి

బుక్కరాయసముద్రం, జూలై 21 ప్రభాతవార్త

శింగనమల నియోజక వర్గం లోని గార్లదిన్నె మండల కేంద్రం లో గురు పౌర్ణమి సందర్భంగ సాయిబాబు దేవాలయంలో ఆదివారం బుక్కరాయ సముద్రం మండలం శిద్దరాంపురం గ్రామానికి చెందిన టీడీపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కాటప్పగారి రామలిం గారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుపౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో మెదటి బహుమతి రూ, 50,000 రూపాయలు శింగనమల నియోజకవర్గం టిడిపి ద్విసభ్య కమిటి సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, రెండవ బహుమతి రూ,40,000 ప్రధాత టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కె.రామ లింగారెడ్డి, మూడవ బహుమతి రూ.30,000 ప్రధాత మాజీ జడ్పీటీసీ గాండ్ల విశాలాక్షి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు అనిల్ చౌదరి, గేట్కృ ష్ణారెడ్డి, మండల కన్వీనర్ పాండు, బుక్కరాయ సముద్రం మండల కన్వీనర్ అశోకు మార్, బాలకృష్ణ, జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ ఇల్లూరు రామాంజనేయులు, బుక్కరాయ సముద్రం మాజి సర్పంచు లక్ష్మినారాయణ, మాజి జెడ్పిటీసీ గుర్రం ఆదినా రాయణ, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామాంజనేయులు, గుర్రం శ్రీనివాసులు, పెనకచెర్ల నరసింహారెడ్డి, రాము, తోపాటు టీడీపి నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రుక్మిణీ సమేత పాండురంగస్వామి రథోత్సవం

## - వేలాదిమంది భక్తుల కోలాటాల మధ్య ఉట్లపరుష



భక్తాదుల మధ్య శ్రీ రుక్మిణీ సమేత పాండురంగస్వామి రథోత్సవం



ఉట్లు పగులగొడుతున్న భావసార క్షత్రీయ కులస్థులు.

పామిడి, జులై 21 ప్రభాతవార్త

శ్రీ విఠోబ స్వాముల బ్రహ్మోత్సవాల్లో బాగంగా శ్రీ భావసార క్షత్రీయ, శ్రీరంగ సుభేఫిర్కా వారి ఆద్వర్యంలో ఆదివారం శ్రీ రుక్మిణీ సమేత పాండు రంగస్వామి రథోత్సవం అత్యంత వైభవంగా జరిగిందిి. దేవాదా యశాఖ కార్యనిర్వాహణాధికారి క్రిష్ణయ్య ఆలయ ంలో ప్రత్యేక పూజలను చేపట్టి రథాన్ని లాగుతూ రథోత్సవాన్ని ప్రారంభించగా వేలాది మంది భక్తాదుల కోలాహాల మధ్య ఉట్లప ౦రుషను నిర్వహించారు. అంతకుముందు అలయంలో ప్రత్యేక అలం కరణలో దర్శనమిస్తున్న స్వాముల వారిని దర్శించుకున్న ఎంపి డిఓ శ్రీనివాసరావు పూజలు చేపట్టారు. మేళతాలాలు, దప్పు వాయిద్యా లతో శ్రీ రుక్మిణీ సమేత పాండురంగస్వాముల వారిని పురవీధుల్లో ఊరేగిం చగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు నృత్యాలను చేస్తూ గేయాలను ఆలపించటం పలువురిని ఆకట్టుకుంది. ప్రతిఏటా ఆశాడమాసంలో పౌర్ణమి రోజున ఇక్కడ ఉట్లు కొట్టడం భావసా రక్షత్రియ కులస్థుల ఆచార వ్యవహారాల్లో ఒక ప్రక్రియగా కొనసాగుతోంది. ఉట్లమాను వద్ద పాలు, పెరుగు, అటుకులు, తేనే, అరటిపండ్లను ఉంచి ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులు ఉట్లను పగులగొట్టారు. మహారాష్ట్రలోని పండరీపురం, ఆంధ్రప్రదేశ్ లోని పామిడిలో పౌర్ణమి రోజున ఉట్లతేరు ఉత్సవాలను భావసార క్షత్రీ యులు ఘనంగా నిర్వహిస్తారు. గత నాలుగు రోజులుగా వివిధ వాహన సేవల్లో దర్శన మిచ్చిన శ్రీ రుక్మిణీ సమేత పాండురంగస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన బ్రహ్మరథంపై పురవీధుల్లో ఊరేగించగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో పూజ లు చేపడుతూ స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. శ్రీ పాండురంగస్వామి దేవాలయాల్లో స్వాముల వారిని దర్శించుకున్న వివిధ రాష్ట్రాల భావసారక్షత్రీయ కులస్థులతో కిటకిట లాడగా అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమంలో శ్రీ రంగ సుభే ఫిర్కా భగవాన్‌దాస్ దేవాలయం, శ్రీ రంగ సుభేఫిర్కా భావసా రక్షత్రీయ సమాజ్ కమిటీ సభ్యులు, వివిద రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# యోగా గురువులకు సన్మానం





గురువులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, జులై 21 ప్రభాతవార్త బ్యూరో

గురు పూర్ణిమ సందర్భంగా వివేకానంద యోగా కేంద్ర ఆధ్వర్యంలో వివిధ యోగా కేంద్రాలలో ఉచితంగా యోగ బోధిస్తున్న యోగా గురువులకు సన్మానం నిర్వహించారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం కమ్మ భవన్‌లో ధనుంజయని, సాయంత్రం కమ్మభవన్ యోగ గురువు శ్రీ కోడూరు సుధాకర మూర్తిని, గురురాజారావు ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. గత 10 సంవత్సరాలుగా కమ్మభవన్‌లో ఉదయము, సాయంత్రం వివేకానంద యోగ కేంద్ర ఆధ్వర్యంలో ఉచితంగా యోగా తరగతులు నిర్వహించుచున్నారు. అక్కడకు వచ్చే సాధకులు, యోగా కేంద్ర అధ్యక్షులు ఎం.రాజవేఖర్‌రెడ్డి, మారుతి ప్రసాద్, ఆంజినేయులు, దివాకర్, పుల్లయ్య వెంకటేశ్వర గుప్తా, మొదలగు అందరూ కలిసి అక్కడ యోగ సాధకులు సదాశివన్, రామాంజినేయులు, కమ్మభవన్ ప్రముఖులు కూడా పాల్గొన్నారు. గత 2004 నుంచి దాదాపు 9 కేంద్రాల నుంచి ఉచిత యోగా బోధిస్తున్న వివేకానంద యోగ కేంద్ర జట్టును అక్కడి సాధకులు మాట్లాడుతూ.. ప్రశంసించారు. కమ్మ భవన్ శిభిరంలో గత పదిసంవత్సరముల నుంచి ప్రతిరోజు ఉదయం 5:30 గంటల నుంచి 7 గంటల, సాయంత్రం 5:30 గంటల నుంచి 6:45 గంటల వరకు ఉచిత యోగ తరగతులను వినియోగించుకోవాలని కమ్మభవన్ నాయకులు నాగన్న, సరిపూటి సూర్యనారాయణ, సుధాకర్‌బాబు, మాసినేని రామయ్య, నారాయణకోరారు. అదే విధంగా అనంతపురంలో అనేక ప్రాంతంలోవివేకానంద యోగ కేంద్రం ఉచిత తరగతులు జరగనున్నవి ప్రజలందరూ ఈ సదావకాశాన్ని వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని మానసిక ప్రశాంతతను పెంచుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ





వివిధ ప్రాంతాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ కెవి.మురళీ కృష్ణ

అనంతపురం, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా పోలీసు హెడ్ కార్వర్టర్స్‌లోఅమలు అవుతున్న సంక్షేమ ఫలాలను జిల్లా ఎస్పీ కెవి.మురళీ క ృష్ణ ఆదివారం పరిశీలించారు. స్థానిక పోలీస్ కాన్ఫరెన్ ్స హాల్, పోలీసు కాంప్లెక్స్, పోలీస్ పెట్రోల్ బంకు, వాటర్ ప్లాంట్, డాగ్‌స్క్వాడ్, జిమ్, ఇండోర్ స్టేడియం, సిపిసి కా ్యంటీన్, రామాలయం, షాదీఖానా, ఈసర్వెలెన్స్ సెంటర్, పిసిఆర్, సైబర్ సెల్, డయల్-100లను సందర్శిం చారు. ఆయా విభాగాల అధికారులు, సిబ్బందితో మాట్లాడి కార్యక్ర మాలు అమలవుతున్న తీరుపై ఆరా తీశారు. సమర్థవంతంగా అమలు చేయా లని సూరించారు. జిల్లా ఎస్పీతోపాటు అదనపు ఎస్పీ ఆర్.విజయ భాస్క ర్‌రెడ్డి, ఏఆర్ డిఎస్పీ మునిరాజ, ఆర్.ఐలు రాముడు, మదు, జిల్లా పోలీసు అధికా రుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, గాండ్ల హరినాథ్ తదితరులు వెళ్లారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



గురుపౌర్ణమి వేడుకల్లో సాయి బాబాను పూజిస్తున్న దృశ్యం

పామిడి, జులై 21 ప్రభాతవార్త

పట్టణంలోని పెన్నానది పరివాహక ప్రాంతంలో వెలసిన శ్రీ సాయిబాబా దేవాలయంలో ఆదివారం దేవాలయ వ్యవస్థాపక అద్యక్షులు ఫీఠాధిపతి సనారి వీరయ్యస్వామి ఆద్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు పట్టణ ప్రముఖులు దేవాలయానికి చేరుకుని శ్రీ సాయి బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపటారు. అత్యంత పవిత్రమై న గురుపౌర్ణమి రోజున శిష్యులు తమ గురువుల పట్ల ప్రేమను, భక్తిని వ్యక్తప రుస్తూ తమకు ఎటువంటి షరతులు లేకుండా ప్రేమతో కూడిన ఆశీస్సు లను బహుమానాలుగా ఇచ్చినందుకు గురువులకు కృతజ్ఞ తలు తెలియజే యటం జరుగుతుందన్నారు. మనిషి జీవన్మరణ అనే అనంతమైన జీవిత చక్రానికి ముగింపు పలికి వ్యక్తి శరీరాన్ని, ఆత్మను భావబందాల పరిమితుల నుండి విముక్తుడిని చేయటానికి సహా యపడే వాడు గురువని పలువురు తెలియజే శారు. ఇదిలావుండగా గురుపౌ ర్ణమిని పురష్కరించుకుని శ్రీ సాయిబాబా, శ్రీ గురుదత్త, శ్రీ వీరబ్రహ్మేంద్ర దేవాలయాల్లో స్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలను చేపడుతూ భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసి అన్నదాన కార ్యక్రమాలను చేపట్టారు.

# గురు పౌర్ణమి వేడుకలకు పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి




మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం రూరల్, జులై 21 ప్రభాతవార్త

గురు పూర్ణిమ సందర్భంగా ధర్మవరం శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయ ంలో నిర్వహించిన పౌర్ణమి గరుడ సేవలో పాల్గొనాల్సి ఉండగా ఆయన అసెంబ్లీ సమావేశాల కారణాలచే హాజరు కాలేక పోయారని ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ధర్మవరం కుటుంబ సభ్యుల మధ్య ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనలేకపోవడం చాలా వెలితిగా ఉన్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజలు, ధర్మవరం నియోజకవర్గ వాసులు పాడిపంటలు, సిరిసంపదలు, సుఖ సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించమని చెన్న కేశవుని కోరుకుంటూ, స్వామివారి కరుణక టాక్షాలు రాష్ట్ర ప్రజలపై ముఖ్యంగా ధర్మవరం ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజల కోరికలు సిద్ధించాలని ఆయన ప్రార్థించారు.

# సాయిబాబాను దర్శించుకున్న మడకశిర శాసనసభ్యులు



స్వామిని దర్శించుకుంటున్న మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజు

అనంతపురం, జులై 21 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో గురు పౌర్ణమి సందర్భంగా మూడవ రోడ్‌లో సాయిబాబాను దర్శించు కున్న మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజు, తెలుగుదేశం పా ర్టీ నాయకులు తెలుగుదేశం పా ర్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ ము రళీ తెలుగుయువత రాష్ట్ర ఉ పాధ్యక్షులు పి.వెంకటప్ప ఆల య కమిటీ సభ్యులు గంగన లక్ష్మిరెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు. ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకి ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

## బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కాలవ





స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, జూలై 21 ప్రభాతవార్త:

పట్టణంలోని లక్ష్మిబజార్‌లో ఉన్న శ్రీ షిర్డిసాయి మందిరంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి బాబాకు ఉదయాన్నే సుప్రభాతసేవ, గం గపూజ, పంచామృతాబిషే కం, ప్రత్యేక పుష్పఅలంకరణ, వస్త్రఅ లంకరణ, కుంకుమార్చన, మ హామంగ హారతి, నైవేద్యం, కాకడ హారతి తది తర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బాబా ఆలయా నికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కాలవ శ్రీని వాసులకు ఆలయ కమిటి సభ్యులు ఘనంగా ఆహ్వానించి సన్మానించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటి సభ్యులు అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. సాయంకాలం బాబా చిత్రపటాన్ని దప్పువాయి ద్యా ల మధ్య భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు ఆలయం నుండి లక్ష్మిబజార్ మీదుగా బస్టాండ్, వినాయక సర్కిత్ తదితర ప్రాంతాల్లో కొనసా గింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు జయంతి రాధాక్రిష్ణ, బండి కిష్టప్ప, డిఈ. రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబాని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలవ



ప్రత్యేక అలం కరణలో సాయి బాబా



సాయిబాబాను దర్శించు కుంటున్న ఎమ్మెల్యే కాలవ

కణేకల్లు, జూలై 21 ప్రభాతవార్త:

కణేకల్లు మండల కేంద్రం ఎస్ఎస్ ట్యాంక్ వద్ద గల సాయిబాబా దేవాలయం నందు గురుపౌర్ణమి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాయదుర్గం శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు. గురుపౌర్ణమి సందర్భంగా సా యి బాబా ఆలయమంతా ప్రత్యేకంగా అలంకరించి గత రెండు రోజులు నుండే ముస్తాబు చేశారు. గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబాని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు అందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెంట ఆనంద రాజులు, చంద్రశేఖర్ గుప్తా, మిల్లు నాగప్ప, గుడుగుండ్ల గంగాధర ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.